ప్రజల మాట ప్రగతి బాట

వైరా నియోజకవర్గం

# ప్రజలే నా బలం.. ప్రజలే నా ధైర్యం..





మదన్‌లాల్‌కు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు, మాట్లాడుతున్న వైరా నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్, పక్కన ఎమ్మెల్యే రాములు నాయక్

వైరాటౌన్, నవంబర్ 5: నా బలం ప్రజలే, నా ధైర్యం ప్రజలే, నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటా.. ప్రజల మధ్యనే తిరుగుతా.. అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలో 1, 2, 3, 4, 20వ వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 20వ వార్డులో పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలు మదన్‌లాల్‌కు స్వాగతం పలికి హారతిచ్చి నుదిటి తిలకం దిద్దారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 1వ వార్డులో ఎమ్మెల్యే రాములునాయక్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పలుచోట్ల మదన్‌లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను దీవించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రాణం ఉన్నంతవరకు ప్రజల మధ్య తిరుగుతూ ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధి ఆకాంక్షగా పనిచేస్తానని తెలిపారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ రాష్ట్రానికి చేసిందేమి లేదని, ఇప్పుడు ఆరు గ్యారంటీల పేరుతో అసలు గ్యారంటీ లేనివిధంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే అభివృద్ధి అని ప్రజలు ప్రతినోటా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరుగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వనమా చిన్ని, మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని రాంనారాయణ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు లాల్‌మహ్మద్, కౌన్సిలర్లు మరికంటి డేడికుమారి, ఏదునూరు పద్మజ, మాదినేని సునీత, దారెల్లి పవిత్రకుమారి, డాక్టర్ దారెల్లి కోటయ్య, మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి తదితరులు పాల్గొన్నారు.

**నన్ను ఆశీర్వదించండి..**
**ప్రాణం ఉన్నంత వరకు మీతోనే ఉంటా**
**వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్**

**బీఆర్ఎస్‌లో 35 కుటుంబాలు చేరిక**

వైరా మున్సిపాలిటీ పరిధిలో 35మంది హమాలి కార్మికులు కుటుంబాలు మడుపల్లి గిరి ఆధ్వర్యంలో ఆదివారం బానోత్ మదన్‌లాల్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి మదన్‌లాల్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో మడుపల్లి వెంకటేశ్వర్లు, మడుపల్లి నర్సింహారావు, శివరాంపురం కృష్ణ, అక్కిశెట్టి కృష్ణారావు, ఇమ్మడి సైదులు, లింగయ్య, శివరంగయ్య, అక్బర్, రామ్మూర్తి, రామకృష్ణ, నాగిలిగొండ లింగయ్య, కే శ్రీను, తాటిపూడి భద్రం, జే శ్రీను, జీవరత్నం, ఎం సైదులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బానోత్ మదన్‌లాల్

## వైరా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా బోయినపల్లి



వైరాటౌన్, నవంబర్ 5: వైరా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా బోయినపల్లి కృష్ణమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన దిశగా అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పార్టీ అధినేత ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు బాధ్యతలు అప్పగించేందుకు కృషి చేసిన పార్టీ జిల్లా నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, రవిచంద్ర, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



కొణిజర్ల: సాలెబంజర నుంచి ఖమ్మం వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొణిజర్ల, నవంబర్ 5: ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మంలో తలపెట్టిన ప్రజాశీర్వాద సభకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో ర్యాలీగా తరలివెళ్లారు. కొణిజర్ల, తనికెళ్ల, బస్వాపురం, గుబ్బగుర్తి, సాలెబంజర, తీగలబంజర, ఉప్పలచెలక, గద్దలగూడెం, తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు.

**కారేపల్లి మండలం నుంచి**



కారేపల్లి: సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్న నాయకులు

కారేపల్లి, నవంబర్ 5: ఖమ్మంలో ఆదివారం జరిగిన సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ బానోత్ సునీత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దనియాకుల హన్మంతరావు, నాయకులు ఆంతోటి అచ్చయ్య, బొడ్డు కాంతమ్మ, రాయల వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి శేషగిరి, బానోత్ రవి, బోడేపూజి వీరప్రతాప్, వడియాల కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గుగులోత్ సునీత, మూడ్ రాధ, జాటోత్ జాయిలూసీ, మల్లెంపాటి నర్సింహరావు, కృష్ణప్రసాద్ నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా హరి, రామోజీనాయక్, వీరన్న ఆధ్వర్యంలో వెళ్లారు.

**వైరా రూరల్ నుంచి..**



వైరా రూరల్: గరికపాడు నుంచి ఖమ్మం వెళ్తున్న నాయకులు

వైరారూరల్, నవంబర్ 5: ఖమ్మంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వైరా రూరల్ మండలం గరికపాడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## వెంకటేశ్వరరావుకు మదన్‌లాల్ నివాళి



వెంకటేశ్వరరావు మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న బానోత్ మదన్‌లాల్

వైరారూరల్, నవంబర్ 5: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ తూము వెంకటేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సిరిపురం వెళ్లి వెంకటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కొత్తా వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, మోరంపూడి బాబు, ప్రసాద్ ఉన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం

దమ్మపేట, నవంబర్ 5: దమ్మపేట నుంచి కారులో బెల్ట్ షాపులకు తరలిస్తున్న 192 మద్యం సీసాలను స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం స్వాధీనపర్చుకుని సీజ్ చేశారు. కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# గ్రామాల్లో గడపగడపకూ బీఆర్ఎస్





కారేపల్లి: విశ్వనాథపల్లి, చిన్నమడెంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు

కారేపల్లి, నవంబర్ 5: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండలంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. చిన్నమడెంపల్లి గ్రామంలో నాయకులు ఇంటింటికెళ్లి కారుగుర్తుకు ఓటు మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతిఒక్కరూ బీఆర్ఎస్‌కు మద్దతు పలికి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, కారు గుర్తుపై ఓట్లు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు ఉన్నం వీరేందర్, అడ్డగోడ ఐలయ్య, తాతా వెంకన్న, గుగులోత్ శోభన్, తారా ఉష, తాతా ఉపేందర్, పాలెపు భద్రం, రవీందర్‌రెడ్డి, దొంతు దాసు, వడ్డె హన్మంతరావు, పండు, సాగర్, రోశయ్య, బత్తుల శ్రీను, సుడిగాలి బిక్షమయ్య పాల్గొన్నారు.

**రెబ్బవరం గ్రామంలో ..**

వైరారూరల్, నవంబర్ 5: మండలంలోని రెబ్బవరం గ్రామంలో సర్పంచ్ సాదం రామారావు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ, అభివృద్ధి పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో అంశాలను ఇంటింటికెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వైరా రూరల్: రెబ్బవరం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం

వైరారూరల్, నవంబర్ 5: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైరాకు చెందిన పోలు సుధారాణి ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వైరా కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆశ్రమ నిర్వాహకులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.